# దుర్గాదేవీ అనుగ్రహంతో కేసీఆరే హ్యాట్రిక్ సీఎం

గోదావరిఖని జవహర్‌నగర్ జయదుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు



- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- సతీమణితో కలిసి 'ఖని' జయదుర్గాదేవీ సన్నిధిలో ప్రత్యేక పూజలు

కోల్‌సిటీ, అక్టోబర్ 15: 'జగన్మాత దుర్గాదేవీ అనుగ్రహంతో రాష్ట్రానికి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం..మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువుదీరడం తథ్యం' అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్‌నగర్ జయదుర్గాదేవి ఆలయంలో ఆదివారం కొప్పుల ఈశ్వర్–స్నేహలత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. దేవీ శరన్నవరాత్రోత్సవాలను ప్రారంభించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అఖండ విజయం సాధిస్తారని అన్నారు. ఆయన వెంట కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# వెలుగులు నింపిన సారుపై తరగని అభిమానం

- ట్రైసైకిల్‌కు గులాబీ జెండాతో ర్యాలీలో పాల్గొన్న ఆడెపు రమేశ్

ఓదెల, అక్టోబర్ 15: బతుకెళ్లేదీసేందుకు ట్రైసైకిల్ అందించి..నెలకు రూ. 4వేల పింఛన్ ఇస్తూ తన జీవితంలో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌పై ఓ దివ్యాంగుడు అభిమానాన్ని ప్రదర్శించాడు. ట్రైసైకిల్‌కు గులాబీ జెండా కట్టుకుని కదనోత్సాహంతో ర్యాలీలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీపై కృతజ్ఞతను చాటుకున్నాడు. ఆదివారం ఓదెల మండలం గూడెంలో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, మహిళలు భారీ ర్యాలీ తీశారు. ఇది గమనించిన రమేశ్ మూడు చక్రాల వాహనానికి బీఆర్ఎస్ జెండా కట్టుకొని ర్యాలీలో పాల్గొన్నాడు. మంచి మంచి పథకాలతో పేదలకు మేలు చేస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరిని గెలిపించాలని కోరాడు.



ఓదెల: గూడెంలో ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగుడు రమేశ్

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బాగున్నది

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- మంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు

గోదావరిఖని, అక్టోబర్ 15: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్ట్ విడుదల చేసిన నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదివారం మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజారంజక మ్యానిఫెస్టోను రూపొందించారని కొనియాడారు. ఈ ఎన్నికల ప్రణాళికను చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అవుతుందని చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ ముఖ్యనేత కౌశిక హరి ఉన్నారు.



మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



ఖని చౌరస్తాలో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగురాలు శ్యామల



ధర్మారం: ధర్మారంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

# మ్యానిఫెస్టో.. ఆనందహేల

- బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికపై హర్షాతిరేకాలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సంబురాలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు
- మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని దీవెనలు

పెద్దపల్లి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అందరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేశారు. అందులో అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూర్చారు. ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రైతు బీమా తరహాలో బీపీఎల్ కుటుంబాలకు 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా' పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లను ₹3,016 కు పెంచుతామని, దశలవారీగా ₹5 వేలు చేస్తామని, దివ్యాంగులకు ₹5వేలు, దశలవారీగా ₹6వేలు పెంచుతామని ప్రకటించారు. రైతుబంధు ఎకరాకు ₹12 వేలు ఇస్తామని, దశలవారీగా ₹16 వేలకు పెంచుతామని చెప్పారు. ఇంకా సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు ₹3 వేల భృతి, అర్హులకు ₹400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచుతామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేయడంతో సకల జనులు హర్షం వ్యక్తం చేశారు. మేనిఫెస్టో జనం మెచ్చేలా ఉన్నదని, మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, జగిత్యాల, కోరుట్ల, పెద్దపల్లి, గోదావరిఖని, సిరిసిల్లలో పటాకులు కాల్చారు. స్వీట్లు పంచి పెట్టారు. కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.



కాల్వశ్రీరాంపూర్ : టపాసులు పేల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు



గోదావరిఖనిలో మాట్లాడుతున్న మేయర్ అనిల్ కుమార్



ఎన్టీపీసీ సీఎం కేసీఆర్ కటౌట్‌కు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్ ప్రచార హోరు..

- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన నాయకులు
- పెద్దపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, సుల్తానాబాద్‌లో దాసరి ప్రశాంత్..
- ప్రజల నుంచి విశేష స్పందన

పెద్దపల్లి, ఆక్టోబర్15: అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రచారంలో జోష్ పెంచింది. గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పథకాలను వివరించి కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. పెద్దపల్లి పట్టణం30, 34, 36 వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నాజ్మిన్ సుల్తానామొబిన్, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ప్రచారం చేశారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్, కొత్తపల్లి, పెద్దకల్వల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. పెద్దకల్వలలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, కొత్తపల్లి, సుల్తానాబాద్ పట్టణంలోని 7వ వార్డులో ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి గడపగడపకు వెళ్లి పథకాలను వివరించి ఓటడిగారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకలో ఎంపీపీ బాలాజీరావు, దుబ్బపల్లి, ఐతరాజుపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో నాయకు లు క్యాంపెయిన్ చేశారు. ఓదెలలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్‌తో కలిసి ఎమ్మెల్యే దాసరి మ నోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత ప్రచా రం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి ఓటు అ భ్యర్థించారు. ఓదెల మండలం గూడెంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ గొవిందుల ఎల్లస్వామి, బీఆర్ఎస్ శ్రేణులు గ్రామంలో ర్యాలీ తీ శారు. జూలపల్లి మండలం వెంకట్రావ్‌పల్లిలో ఎం పీపీ కూసుకుంట్ల రమాదేవి ఓట్లు అభ్యర్థించారు.



పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో అవ్వా కారుగుర్తుకు ఓటెయ్యాలని పెర్క పోసవ్వను ఓటు అభ్యర్థిస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి